చైనాపై భారత భవిష్యత్తు ఆధారం —3-వ పేజీ

బ్రిటిష్ ప్రధానికి టైమ్సుందలింపు —1-వ పేజీ

ఆంధ్రపత్రిక.

రాజప్రతినిధి వీటో వేవెల్ హామీకి తృప్తి —2-వ పేజీ

ఒకేపతాకం, ఒకేనాయకుడు —4-వ పేజీ

316269

The Andhra Patrika, Madras. } Regd. No: 1118. Vol 32. THURSDAY. 5th July, 1945. No. 80. వెల ఒకఅణా. { Founder : K. Nageswara Rao.

వ్యవహారములన్నీ ఆశాభరితంగానే ఉన్నాయి

సిమ్లాలో కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం

వేవెల్‌తో జరిపిన చర్చలగురించి ఆజాద్ ప్రకటన

పరిస్థితుల సింహావలోకనం చేస్తూ గాంధిజీ ప్రసంగం

కార్యవర్గానికి కాంగ్రెస్ సూచింపగల పేర్లపట్టిక

(ఆంధ్రపత్రిక విలేఖరి)

సిమ్లా, జూలై 3: నేటి కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశములో మౌలానా అబుల్‌కలామ్ ఆజాదుగారు దీర్ఘంగా, వివరంగా ఒక ప్రకటన గావించిరి. ఆ ప్రకటనలో నాయకుల సభాప్రారంభమునకు పూర్వము తాను రాజప్రతినిధితో ముచ్చటించినప్పుడు జరిగిన చర్చలను, నాయకుల సభవారు గావించిన తాత్కాలిక నిర్ణయములను వారు వివరించిరని తెలియుచున్నది. మౌలానా అజాదుగారి అధ్యక్షభాషణము పూర్తియైన తరువాత గాంధి మహాత్ముడు ఉపన్యసించెను. మహాత్ముని ఉపన్యాసము పూర్తికాకముందే సభ వాయిదాపడినది.

ఆర్టు వేవెలుతో తాను జరిపిన సంభాషణలను గురించి, మౌలానా ఆజాద్, జనాబ్ జిన్నాతో తాను సాగించిన సంభాషణలను గురించి గోవిందవల్లభ్ పంత్ వర్కింగుకమిటీ సభ్యులకు సమగ్రంగా తప్పక తెలియజేసే వుంటారు. నాయకుల సమావేశ వివరాలను కూడా వీరు చర్చిస్తారు.

ఈ వర్కింగు కమిటీ సమావేశంలో చర్చకు వచ్చే అంశాలు: (1) సైప్రాయి కార్యవర్గంలో పనిచేసే ముస్లిములలో జాతీయ ముస్లిములను కూడా చేర్చాలనే ఆజాద్ వాదనను బలపరచడం. (2) వీరు కలసి రాకపోయినట్లయితే, కాంగ్రెసు వారు అధికారాన్ని స్వీకరించడమా, మానడమా? (3) సైప్రాయికి పంపవలసిన పేర్ల జాబితాను తయారు చేయడం.

నాయకులసభ ముగిసేవరకూ గాంధిజి సిమ్లాలోనేఉంటారు

సిమ్లా జులై 3 గాంధిమహాత్ముడు బస చేసియున్న మాల్‌విల్లా భవనమందు నేడు మంగళవారం మధ్యాహ్నం 2 గంటలకు కాంగ్రెసు వర్కింగుకమిటి సమావేశమైంది. ఆసఫాలీగారు మాత్రము రాలేదు.

సమావేశము సాయంత్రం 6 గంటల వరకు జరిగింది. చర్చలు జరిగినంతసేపు గాంధీజీ అక్కడనే కూర్చుండెను.

బొంబాయిలో వర్కింగుకమిటీ సమావేశమైననాటినుండి నేటివరకు జరిగిన విశేషములన్నింటిని అబ్బారుగారు సమీక్షించిరి. పరిస్థితులు ఉత్సాహజనకంగానే ఉన్నవన్నారు. నేటి వర్కింగుకమిటీ సమావేశంలోనుంచి సభ్యులు చాలా సంతృప్తితో బయటకు వచ్చారు. కాబట్టి వ్యవహారములు సవ్యంగానే ఉన్నవని తెలుస్తోంది.

వర్కింగుకమిటీ సమావేశానికి వచ్చిన సభ్యులందరూ ప్రవారంనాడుకాని శనివారంనాడుగాని తిరిగి సిమ్లానుండి బయలుదేరి వెళ్లిపోతారు. కనుక వ్యవహారము లన్నియు ఆశాభరితంగానే ఉన్నాయని తెలుస్తోంది.

వేవెలు సమావేశపరచిన యీ సిమ్లాసభ జయప్రదంగా సమాప్తమయ్యేవరకు ఆజాదుగారు తమకు యుక్తమని తోచిన రీతిగా యావత్తు వ్యవహారములను జరుపుటకు ఆజాదుకు సర్వాధికారములు యివ్వడమైనది. ముస్లింలీగు నాయకులతో తిరిగి కాంగ్రెసు నాయకులు సంప్రతింపరాదని అంతర్జాతీయమని తోచుచున్నది.

సిమ్లా సమావేశం పూర్తి అయ్యేవరకు గాంధీజీ సిమ్లాలోనే ఉంటారని, ఆజాదుగారికి కాగితములు సలహాలను యిస్తూ ఉంటారు. ఇంటర్వ్యూలను కూడా అంతగా లేదియు ఇవ్వలేదు.

సైప్రాయి కార్యవర్గమునకు అర్హులైన వారిని కాంగ్రెసు తరఫున పేర్కొనబడువారి పేర్లు వర్కింగు కమిటీ సభ్యులు ఆమోదింపబడును. అంతటితో వర్కింగు కమిటీ నిర్వర్తించవలసిన పని యావత్తు ముగిసినట్లే.

(2 వ పేజీ చూడుడు)

లీగ్ అంగీకరించకపోయినా కార్యవర్గ నిర్మాణం జరగాలి

కాంగ్రెసువర్గాలలో అభిప్రాయం

(ఆంధ్రపత్రికా విలేఖరి)

సిమ్లా, జూలై 3:

లీగ్ చేరినా, చేరకపోయినా కాంగ్రెస్ అధికారాన్ని స్వీకరించవలసిందేనని ఇక్కడ ప్రచారం జరుగుచున్నది.

లీగు చేరినా, చేరకపోయినా కాంగ్రెసు అధికారాన్ని స్వీకరించవలసిందేనని చాలా మంది కాంగ్రెసువాదులు సూచిస్తున్నారు.

ఇటీవల ఇక్కడికివచ్చిన ఒక ప్రముఖ సంస్థాన మంత్రి, లీగ్‌తోవచ్చిన షేచీ కారణంగా కాంగ్రెస్ సిమ్లా సమావేశాన్ని విఫలం చేయకూడదని సూచించినట్లు తెలుస్తున్నది. కాంగ్రెస్ ముసల్మానులను అన్యత్రేశాలలో భాయిబాయిలుగా నియమించవచ్చుననికూడా ఇతడు సలహా ఇచ్చాడు. ఆ యా రాష్ట్రాలలో వారందరూ ముస్లిములుగాక, భారతీయులుగా ప్రచారం చేయడానికి వీలుంటుంది. తద్వారా వారందరూ భారత స్వాతంత్ర్యోద్యమానికి విశేషంగా సహాయపడగలరు.

ఏది ఎల్లాగైనప్పటికీ ఇప్పుడు కీలక మంతా వేవెల్ చేతిలోనే వున్నది.

సమావేశానికి వచ్చిన ప్రతినిధులందరూ ప్రస్తుతానికి తన నాయకత్వాన్ని ఆమోదించక తప్పదని ముందే చెప్పి, అంగరి చేతా ఒప్పించాడు. తానే ఒక నిర్ణయానికి వచ్చి 14 మంది భారతీయులను పార్టీ నాయకులతో సమాలోచన జరిపిన మీదట ఎన్నుకుంటాడు ఈ పార్టీ నాయకులు. ఆజాద్, జిన్నా, అంబేద్కర్, తారా సింగ్ గారలు. తాను నిర్ణయించిన 14 మంది పేర్లను సభ్యులందఱ ఆమోదం కోరడం సమావేశంలో చర్చకు పెట్టక పూర్వం పార్టీ నాయకులతో వేవెల్ సంప్రతిస్తాడు. ప్రముఖ నాయకులైన ఆజాద్, జిన్నాగార్లతో సైప్రాయి చర్చించడానికి వీలవుతుంది. అసలు జిన్నా లీగ్ తరఫున పేర్లను సూచిస్తాడా అన్నది కూడా సమస్యే. వేవెల్‌వద్ద జిన్నాగారు యీ విషయమై కొన్ని వివరాలను సేకరిస్తున్నారనే సూచన యిదివరకే తెలుపడింది. విషయజ్ఞులైన వారి ద్వారా జనాబ్ జిన్నా సైప్రాయిని యీవిషయాలను అడుగుతున్నట్లు తెలుస్తున్నది:

(1) కార్యవర్గంలో మొత్తం ఎంత మంది సభ్యులువుంటారు? అందులో మైనారిటీలకు స్థానాలెన్ని?

(2) భారతదేశంలోని ముస్లిములందరి తరఫున ప్రాతినిధ్యం వహించగల సంస్థ ఒక్క ముస్లింలీగేనని సైప్రాయి ఒప్పుకుంటున్నాడా?

(3) లీగు తరఫున నుండి పేర్లన్ని ఖరీ వేవెల్ ఆమోదిస్తాడా?

(4) ముస్లింలీగువద్దకు తిరిగి పూర్వకూటే సైప్రాయి ఏమి చేస్తాడు?

కార్యవర్గంలో 14 మంది భారతీయులు వుంటారనీ, వారిలో సగము ముస్లిములు, ఇద్దరు షెడ్యూల్డు తరగతుల వారు, ఒక సిక్కు ప్రతినిధి, మిగతా ఒకరూ పార్సీ ప్రతినిధి వుంటారని వేవెల్ జిన్నాకు సమాధానం ఇస్తాడని కూడా ఈ విషయజ్ఞులే అంటున్నారు. ఇకపోతే, పండెడ ప్రశ్నకు, వేవెల్ సిమ్లా సమావేశంలో కాంగ్రెసు, ముస్లింలీగులు రెండు అధికార పూర్వకంగా పాల్గొంటున్నవి కనుక అని జిన్నాకు సమాధానం చెప్పవచ్చు. ముస్లింలీగుకు సంబంధించిన ముస్లిములు ముఖ్యంగా షిరూలు తనకు పంపుచున్న రెండుపార్టీ పరంపరగంటికిని వేవెల్ జిన్నాకు చూపించవచ్చు. ఎవరెన్ని పేర్లను సూచించినప్పటికీ సైప్రాయి వేవెలు తన ఇష్టం వచ్చిన వారినే తీసుకోవచ్చు, సామర్థ్యం, పలుకుబడివుండి ఒక జట్టుగా పనిచేస్తారనే నమ్మకం వున్నవారినే కొత్త కార్యవర్గంలో చేర్చుకోవడం యవుతుందని లార్డ్ వేవెల్ మొన్న సంప్రదాయం నాడు ప్రకటించనే ప్రకటించాడు. ఈ అంశాలన్నిటిని దృష్టిలో వుంచుకొని జిన్నా జులై 6 వ తేదీన తన వర్కింగ్ కమిటీ సమావేశాన్ని జరపవలసివస్తుంది.

గత శుక్రవారంనాడు జిన్నాచేసిన ప్రకటనవల్ల అల్పసంఖ్యాకులకు ఆందోళన కలుగుతున్నది.

జిన్నా కోర్కెప్రకారం ముస్లిములకు పర్గ్ హిందువులతో సమాన ప్రాతినిధ్యం (మొత్తం స్థానాలలో నూటికి 40 పాళ్లు) ఇస్తే అల్పసంఖ్యాకులందరికీ కలసి 20 పాళ్లు మాత్రమే మిగిలి వుంటవని వీరి ఆందోళన.

ప్రస్తుత కార్యవర్గంలో హిందువులకు, ముస్లిములకు, బ్రిటిషు అధికారులకు, అల్పసంఖ్యాకులకు అందరికీ ఒక్కొక్కరికి నూటికి 25 వంతుల ప్రకారం స్థానాలువున్నవి. వేవెల్ ప్రతిపాదనల ననుసరించి (కార్యవర్గంలో మొత్తం 16 స్థానాలు వున్నవనుకుంటే) అల్పసంఖ్యాకులకు మొత్తం స్థానాలలో నూటికి 25 వంతున స్థానాలు వుంటవి; బ్రిటిషు అధికారులకు స్థానాలు నూటికి 12½ వంతులు తగ్గుతవి; హిందువులకు ముస్లిములకు నూటికి 6¼ వంతులు హెచ్చుతవి. మొత్తం సభ్యుల సంఖ్యలో హిందువులకు ముస్లిముల ప్రాతినిధ్యం నూటికి 25 వంతుల నుంచి 31½ వంతులకు పెరుగుతుంది. అల్పసంఖ్యాకుల ప్రాతినిధ్యం కూడా హిందువులకు ముస్లిముల ప్రాతినిధ్యానికే ఏ విధంగాను తక్కువ వుండకూడదని సైప్రాయికి విజ్ఞప్తి చేశారు.

దేశంలో ఇండియన్ క్రిస్టియనుల సంఖ్య నిక్కువలంటే ఎక్కువ కాబట్టి, బాగా చదువుకున్న తెగ, కాబట్టి, కార్యవర్గంలో వారికికూడా ప్రాతినిధ్యం సాధించాలని ఆంగ్ల ప్రయత్నిస్తున్నాడు ఆయన ప్రయత్నాలు ఫలింపవచ్చు.

ఆంగ్లో ఇండియన్ వర్గ నాయకుడు ఆంగ్లో ప్రయత్నాలు పాపం ఫలించడం లేదు, రిచర్డ్‌సన్ మీదట్ వారికి పూనాడు కాని లాభంలేకపోతున్నది,

బ్రిటిష్ ఎన్నికలు

చర్చిల్‌కు 'టైమ్స్' మందలింపు

ప్రధానిప్రచారసభలోగల్లంతు

లండన్, జూలై 3: బ్రిటిష్ కోటీశ్వరులు లేపు పోలింగుస్టేషన్లకు వెళతారు. ప్రతి నియోజకవర్గంలోనూ చాలా హడావిడిగా ఉంది.

కన్సర్వేటివ్ పక్షంవారు మజ్లాలాన్ని వివాదము చేయదలిచారు. ఎన్నికల విషయంలో నిష్పాక్షిక విధానాన్ని అనుసరించదలచి ఉన్న టైమ్సు పత్రిక చర్చిల్‌ను మందలించింది. ప్రజలదృష్టిని అసలు విషయాల నుంచి మార్చడానికి వేవెల్ వివాదాన్ని ఉపయోగించటం నిరుపయోగం అని అది ఎన్నికలకు గానీ, పార్లమెంటుకు గానీ, ఉపయోగపడదని టైమ్సు హెచ్చరించింది.

చర్చిల్‌సభలో గలభా

ఎడిన్‌బర్గ్ ప్రధాని చర్చిల్ బ్రెంట్‌వుడ్ బ్రాకన్ నియోజకవర్గంలో ఉపన్యసించడానికి వెళ్లారు. కాన్సర్వేటివ్ యంత్రాన్ని ఉపయోగించినా, ఆయన పెదవుల కదలిక కనిపించిందేగాని, ఒక్కమాట కూడా వినిపించలేదు. బ్రెంట్ బ్రాకన్, విన్‌స్టన్ చర్చిల్‌లు పరస్పరం పరుష మాడుకున్నారు. సభకులు చర్చిల్ ఉపన్యాసం వినేస్థితిలో లేనేలేరు.

కన్సర్వేటివ్ పక్షం వారు లేబర్ పార్టీని ప్రోత్సహిస్తున్నారనే అభియోగంలో ఏమీ సత్యం లేదని చర్చిల్ బహిరంగపరచి చేసినాడు. తమపార్టీవారు ఎలాగైనా సెన్సర్ తామనేధీమాలో వున్నారు. ఇకపోతే, ఎవరికి ఓటు వేయరేమో అనే ధీమాన్ని కన్సర్వేటివ్ పత్రికలు వెల్లడిస్తున్నవి.

కన్సర్వేటివ్ సభల్లో ఎక్కడా యువక బృందం కనిపించకపోవడం కూడా కన్సర్వేటివ్ పార్టీ పెద్దలు కలవరపడుతూ ఉంది.

లీగ్‌తో కాంగ్రెస్ రాజీయత్నం ఇంక జరిగే అవకాశం లేదు

అధ్యక్షులు జిన్నాగారు చేతులారా అవకాశాన్ని చెడగొట్టుకున్నారు

సిమ్లా, జూలై 3 జిన్నాగారు మకాం చేసిన సిసిలిహోటలు ప్రవేశించిన ముస్లిం లీగువారి కిండా కొయ్యకు సగంవరకు గోడ జారి అమరినంగా ఎనుకుతోంది.

లీగు నియంతయైన జిన్నాగారిక చేయగల్గినదేలేక తమరిరఘువారు పేర్ల జాబితాను వేవెలుపట్ల దాఖలుచేయుటకు సమ్మతించారు. చిట్టచివరకు ముస్లింలీగువారికి ఎన్నిస్థానములు వస్తాయియిస్తే అన్నింటిని ముస్లింలీగు స్వీకరించవలసి వస్తుంది. ముస్లింలీగు తన పట్టుదల సగం వదులుకుంది. తన ఆట సాగక సగం కిరికిపోయింది. ఎన్నికపుములు సల్కినప్పటికి ఫలితం లేకపోయింది.

జనాబ్ జిన్నాగారు సమర్పించిన తర్వాతి ఆయన జిన్నాతో కాంగ్రెసు తరఫున మాట్లాడనేలేదు. గాంధీతో మాట్లాడడానికి జిన్నా ఎప్పుడు వస్తానన్నప్పటికి గాంధీజీ స్వాగతమివ్వడానికి సదా సంసిద్ధంగా ఉన్నాడు. కాని, గాంధీజీవద్దకు జిన్నాగారెళ్లి మాట్లాడుదు అన్నగారి స్వాతిశయమే వారిని అందు నిందుకు కాపుండా చేసింది. ఆయనను సమర్థించేవాళ్లు ఏపార్టీలోను లేరు. ఆయన పార్టీలోనివారే ఆయన మీద తిరుగుబాటు చేస్తున్నారు. ఈ విషాదావస్థకు కల్పించినవి ఆయనే. అందులో నుంచి ఆయన ఏదైనా దారిమాని బయటపడితేనేతప్ప ఆయనపార్టీవారు ఆయనను మన్నించరు.

వేవెలు ప్రభువుతో జిన్నాగారు ప్రయివేటుగా చాలాసార్లు మాట్లాడిరి కాని, జిన్నా అందువల్ల సాధింపగల్గినది

(2-వ పేజీ చూడుడు)

జిన్నా - నెహ్రూ

సిసిల్ హోటల్లో కాకతాళీయసమావేశం

సిమ్లా, జూలై 4. పండిత జవహర్‌లాల్ నెహ్రూ, డాక్టరు ఖాన్‌సాహెబ్‌గారు, శ్రీమతి కమలాదేవి ఛట్టోపాధ్యాయలు కంటబెట్టుకొని ఈ వుదయం 11-20 గంటలకు సిసిల్ హోటలుకు వెళ్లారు. సరిగా అదేసమయంలో అక్కడ జనాబ్ జిన్నా పడకకుర్చీలో కూచునివున్నారు. పండిత నెహ్రూ ముందడుగు వేసి జిన్నాతో కరస్పర్శచేశారు. అటు పక్కనే కొంచెంసేపు కూచున్నారు.

పండిత్ నెహ్రూ, జనాబ్ జిన్నా ఇద్దరూ ఐదు నిమిషాలసేపు మాట్లాడుకున్నారు. తర్వాత నెహ్రూ డాక్టర్ ఖాన్‌సాహెబ్ గదిలో ఢిల్లీ, ఆయనతో (ఖాన్‌సాహెబ్‌తో) సమాలోచన జరిపాడు.

సంకేత నెహ్రూ సిసిల్ హోటలువద్దకు రాగానే, చాలామంది జనం చేరారు. నాయకులు ఇద్దరూ కలసి కూచున్నప్పుడు "ఫొటోగ్రాఫర్లు ఫోటోగ్రాఫులు తీశారు.

జనాబ్ జిన్నాను పండిత్ నెహ్రూ కలుసుకోవడం కేవలం కాకతాళీయమే.

కాంగ్రెస్ కార్యవర్గం రెండవరోజు సమావేశం

సిమ్లా జులై 4: నేడుదయం 9 గంటలనుంచి 11-30 వరకూ తిరిగి కార్యవర్గ సమావేశం రాష్ట్రపతి ఆజాద్ భవనలో జరిగింది. మధ్యాహ్నం సమావేశం మహాత్ముని మకాం మనోర్ విల్లాలో రెండు గంటలకు ప్రారంభమైంది.

ప్రత్యేక ఆహ్వానంపై జలియాన్-ఉల్-ఉల్మా-హింద్ సంఘ అధ్యక్షుడు సభకు హాజరైనాడు.

భారతవిదేశాంగమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ

సిమ్లావర్గాల్లో ఏకాభిప్రాయం

(ఆంధ్రపత్రిక విలేఖరి)

సిమ్లా, జులై, 3: పండిత్ నెహ్రూ రాకతో సిమ్లా వాతావరణం తిరిగి మారిపోయింది. ఈ అనంతరం జవహర్‌లాల్ నెహ్రూ యువజ్వాలగల నాయకుడని మహాత్ముని భావం. భారతదేశానికి పండిత్ నెహ్రూగారే ఇక విదేశాంగమంత్రి కావాలని ఉన్నారని ఇక్కడ అంటున్నారు.

సైప్రాయి వేవెల్‌వద్దకు వెళ్లి నెహ్రూ నిన్న రాత్రి వచ్చుకున్నాడు. వీరు ఉభయులూ అపరిచితులుకారు. క్రిప్సు రాయబారాల సందర్భంలో కలుసుకొన్నారు. ఇప్పుడు కిరిద్దరూ ఏమి మాట్లాడుకున్నారో ఎవరికీ తెలియదు. సైప్రాయి వేవెల్‌తో సంభాషించి నెహ్రూ గబగబా గాంధిజీవద్దకు వెళ్లాడు. అక్కడ ఆజాద్‌తోనూ, ఇతర వర్కింగ్ కమిటీ సభ్యులతోనూ సమాలోచన జరిపాడు.

దేశాయ్, రాజాజీలస్థానం

(ఆంధ్రపత్రిక ప్రత్యేక విలేఖరి)

సిమ్లా, జూలై 3: కాంగ్రెసు హైకమాండ్ ఆజ్ఞాపించిన పథంలో, రేపు మనోహరమైన సుముఖంగావున్నట్లయితే, సైప్రాయి కార్యవర్గంలో సభ్యత్వం స్వీకరిస్తానని పండిత్ నెహ్రూ అన్నారు. ఈమాటలను బట్టి, భారతదేశ భావి విదేశాంగ మంత్రి పండిత్ నెహ్రూ అని ఇక్కడ భావించవచ్చునున్నది. సైప్రాయి కార్యవర్గానికి ఏ పార్టీకి సంబంధించినవారైనప్పటికి పూర్తిమెజారిటీగలవారినే ఎన్నుకుంటాడని గాంధీజీ అనడంవల్ల, ప్రముఖనాయకులు కేంద్రప్రభుత్వంలో పనిచేయడం మంచిదని ఆయనకు గల అభిప్రాయాన్ని తెలపడంవల్లా, విదేశాంగశాఖకు పండిత్ నెహ్రూ అధ్యక్షుడు వహించవచ్చునే ఊహకు తగినంత బలం ఏర్పడుతున్నది. రాజగోపాలాచారిగారు ఇచ్చి ఊతతో భులాభాయి దేశాయి, లియాకత్ అలీఖాన్‌గారలు సైప్రాయితో రాయబారాలు సాగించి పరిస్థితిని ఇంతవరకు తేలిపారు. ఐనప్పటికీ, ప్రస్తుతం అంచరిచ్చట్ గాంధీ, ఆజాద్, పటేల్, నెహ్రూ ఎదలవి అగ్రనాయకులపై వున్నదిగాని, రాజాజీ, దేశాయిగార్లపై లేదు. కాంగ్రెసు వర్కింగుకమిటీ నిర్ణయించుకోకూడా ఈ ప్రముఖ నాయకుల వంటి పెట్టుబడి అవుతుంది.

ఇదంతా ఇలావుండగా, ముస్లింలీగ్ వర్కింగు కమిటీ సమావేశంకూడా జరగ

(2 వ పేజీ చూడుడు)

నాయకత్రయ సమావేశం

పాట్స్‌డామ్‌లో జరుగుచున్నదంటి

లండన్, జులై 3: నాయకత్రయసమావేశం ఏర్పాటు జరుగుతే ఇంతవరకూ చాలా రహస్యంగా ఉంచారు. సమావేశం పాట్స్‌డామ్, జర్మన్ మిలిటరిజం పుట్టినిల్లు స్థానంలో జరుగునని తెలుస్తూఉన్నది. బహుశః వచ్చే మంగళవారం సమావేశం జరుగవచ్చును అని అసాధికారవర్గం అభిప్రాయం. మంగళవారం తరువాత జరుగవచ్చునని కొందరంటున్నారు.

బర్లిన్‌లో ఎక్కడో నాలుగుత్రయ సమావేశానికి తగతోపాటు రావలసిందని చర్చిల్ ఆట్లీని ఇంతవరకూ ఆహ్వానించియుండెను. ఇప్పుడు ఆ ఆహ్వానాన్ని ఉపసంహరించుకునేలా కనిపిస్తుంది.

హారీహాప్కిన్స్

వాషింగుటన్, జులై 3: త్వరలో జరుగనున్న నాయకత్రయ సమావేశానికి అమెరికా అధ్యక్షులతోబాటు హారీహాప్కిన్సు హాజరుకారని తెలుస్తుంది. ప్రభుత్వోద్యోగులన్నింటినుంచి ప్రస్తుతానికి సెలవు పుచ్చుకున్నట్లేనని అధికారవర్గాల అభిప్రాయం.

లీగు వర్కింగుకమిటీ

సిమ్లా, జులై 3 ముస్లింలీగు వర్కింగు కమిటీవారు సిమ్లాలో సిసిలు హోటలులో జులై 6 తేదీన ఉదయము 10 గంటలకు సమావేశమవుతుని నవాబ్‌జాదా లియాకతాలీఖాన్‌గారు ప్రకటించారు.

చైనా-రష్యా ఒడంబడిక

మాస్కోలో సూంగ్ సంప్రతింపుల ఫలితం

మాస్కో, జులై 3 చైనా ప్రధాని డాక్టర్ సూంగ్ సోవియట్ అధికారులతో జరుపుకొనివున్న సంప్రతింపుల ఫలితంగా ఉభయదేశాలమధ్య ఒకఒడంబడిక జరిగే అవకాశం హెచ్చిందని ఒక విదేశాంగ డిప్లమాటిక్ ఉద్యోగి అమెరికన్ అసోసియేటెడ్ ప్రెస్ విలేఖరికి చెప్పినాడు. చైనా, రష్యా అధికారుల సమావేశం అంటూ జరిగి చాలాకాలం అయిందనీ, ఈ సమావేశంలో ఉభయులకూ ప్రధానమైన అనేక విషయాలు చర్చకు రాగలవని కూడా ఈయనే తెలియజేసినాడు. చైనావారు రష్యా నుంచి ప్రత్యేకసహాయం ఏమీ కోరడంలేదు. బ్రిటన్, అమెరికాలే చైనా అవసరాలను తీర్చాలని చైనావారు భావిస్తున్నారు.

భారతప్రజలకు మౌలానా అజాద్ సందేశము

సిమ్లా, జూలై 3. కాంగ్రెస్ మహాసభాధ్యక్షులు మౌలానా అజాద్‌గారు భారతప్రజలకు ఒక సందేశము, మహమ్మదీయులకొక సందేశము పంపుచున్నారు.

భారతప్రజలకు పంపిన సందేశ మిట్లున్నది: మన రాజకీయ జీవితములో నిది విషమసమయము. కనుక దేశములో ఉత్పన్నమైన తాత్కాలిక పరిస్థితియొక్క నిజమైన అర్థమును మనము తెలిసికొనుట అత్యవసరము. వేవెల్ ప్రతిపాదనలకు మనము ఆవశ్యక ప్రాముఖ్య మొసంగరాదు. పరిస్థితులవల్ల యేర్పడిన ఆవశ్యకతలను మనము నిర్లక్ష్యము చేయరాదు. మన సిద్ధాంతములు రక్షణకు అనుగుణమగు విధమున ఉద్యోగాత్తరధమస్య పరిష్కారమై, మనలను స్వాతంత్ర్య గమ్యస్థానమునకు తీసికొనిపోవునూర్గ మున్న యెడల దానిని ఉపయోగించుకొన మన మెన్నడు వెనుదీయరాదు. ఇట్టిమార్గము లేనియెడల మనము కడుంగడు జాగ్రత్తగా అడుగు వేయవలెను. మన పైఖరినుండి రేఖామాత్రమైనను తొలగరాదు.

భారత మహమ్మదీయులకు సందేశము

భారత మహమ్మదీయులకు మౌలానా అజాద్‌గారు ఈ క్రింది సందేశ మంపుచున్నారు. మహమ్మదీయుల అనుమానములు, యిబ్బందులు కాంగ్రెసులో చేరియున్న మిమహమ్మదీయులకు తెలియవని భారతమహమ్మదీయులెన్నటికిని తెలపరాదు. ఈ అనుమానములను, యిబ్బందులను తొలగించుటకు సరియైనమార్గమేది అను విషయము విచారణీయము. ఆశేయముల విషయమై జాతీయవాదులు మహమ్మదీయులును వీరులో చేరియున్న మహమ్మదీయులకును సైద్ధాంతిక విభేదములేదు. స్వతంత్ర భారతదేశములో ముస్లిములు గౌరవప్రదముగా జీవించుట అందరి ఆశేయమైయున్నది. ఆశేయము విషయమై సైద్ధాంతికాభేదము లేకపోయినను ఈ ఆశేయ సాధనకు అవలంబింపవలసిన పద్ధతులపై ఉభయులకు సైద్ధాంతికాభేదము కలదు. కనుక యిప్పుడు విశాలదృష్టి, ఉదారతత్వము, లక్ష్యమందు అత్యావశ్యకమైయున్నవి. (ఎ. ప్రె.)

సంతాన ప్రదాయిని

మందు ఖరీదు రూ. 3 లు మాత్రమే

వివాహం ఐన తర్వాత చాలాకాలం వరకు పిల్లలుకలుగని స్త్రీలు మా మందును వరసగా యేడురాత్రులు పుచ్చుకొన్న సంతానవతులగుదురు. 7 రోజులు భర్తసంబంధం లేకుండ మా "ప్రెగ్నాల్" వాడవలెను. 8 వ రాత్రినుండి నియమం అక్కరలేదు.



ఈ మందు వేలమంది స్త్రీలకు సంతానభిక్ష పెట్టింది.

ఒక "ప్రెగ్నాల్" సీసాలో 7 మోతాదులుండును.

వెల రు. 2/8/- పోస్టేజి రు 0-9-0 వేరు.

ఆర్డర్లను యీ దిగువ అడ్రసుకు పంపుకోండి.—

లేడీ డాక్టర్, జెనానా దవాఖానా,

సి. డి. టి. పో. బా. 34, ఢిల్లీ. 1 (2-30)

LADY DOCTOR, ZENANA DAWA KHANA,
C. D. T. Post Box 34, DELHI.

గంటల పంచాంగం

పార్థివ సం॥ జ్యేష్ఠ బ॥ ఏకాదశి

1945 సం॥ జూలై 5 గురువారం

సూ॥ ఉదయం 2-46 గతరాత్రి సూ॥ 5-48 వర్జ్యం సా॥ 4-56 మొ॥ 6-26 కు.

బ॥ ద్వాదశి జూలై 6 శుక్రవారం సూ॥ ద్వాదశి 12-25 కు సూ॥ 4-5 వర్జ్యం లేదు.

ఆంధ్రపత్రిక

పార్థివ సం॥ జ్యేష్ఠ బ॥ ఏకాదశి గురువారము

మిగిలినవారి విషయం?

"తన సహచరుడైన అతడు, చివరకు ఒకడైనా సరే, ఖైదీగా ఉన్నంతకాలము, ఏ కాంగ్రెసు వాది కూడా అధికారంలో నూరార్చిలేడు." అని జనహితులాల్ నెహ్రూ సిమ్లా చేరిన తక్షణము పత్రికా విలేఖరుల సమావేశములో ప్రకటించెను.

"గత మూడుసంవత్సరములలోను ధీరత్వముతో ప్రవర్తించినవారి నెవరినీ కాంగ్రెసు మరువదు వారికి ద్రోహంచేయదు." అని సర్దార్ పటేల్ బొంబాయి బహిరంగసభలో చూచెను. ఈ నాయక ప్రముఖులు ఈ విధమైన ప్రకటనలు చేయుటవల్ల ఇంకనూ బందీలుగా నున్న కాంగ్రెసు ప్రముఖుల విషయము వీరిని క్షణక్షణమూ కలత పెట్టుచున్నదని స్పష్టమవుతున్నది. రాజప్రతినిధి వేవెలు తన పథకమును, ప్రకటించి కాంగ్రెసు కార్యవర్గ సభ్యులను విడుదల చేసినపుడు కారాగారంలో ఉన్న మిగతా కాంగ్రెసు వాదుల సంగతేమని ఒక్కుమ్మడిగా ప్రతివారు ప్రశ్నింప ప్రారంభించిరి. పథకమును, కాంగ్రెసు వారామోదించితేనే వారి విడుదలచేయ ప్రభుత్వము సంకల్పించెనను సూచనకూడబయలుదేరెను. కార్యవర్గసభ్యులతోపాటు - మిగిలిన కాంగ్రెసు వారిని కూడ విడుదల చేసిన, ప్రతిష్టంభనా పరిష్కారమునకు వాతావరణము ఇంకనూ అనుకూలముగా నుండెడిదని బ్రిటిషు పార్లమెంటులో ఒక సభ్యుడు సూచించి యుండెను. దేశీయులు కూడ అనేకు లదే విధముగ భావించిరి. కాని అలా జరుగలేదు.

డా॥ పట్టాభిగారు వ్యాఖ్యానించినట్లు, 1931 లో కూడ ముందు కార్యవర్గ సభ్యుల విడుదల జరిగి, గాంధీ—ఇర్విన్ ఒడంబడిక జరిగిన పిమ్మట నే యావత్తు కాంగ్రెసు ప్రముఖుల విడుదల జరిగినది. వారి చరిత్రను జ్ఞప్తికి తెచ్చుటవల్ల ప్రజలకు కాస్త నెమ్మది ఏర్పడినది. తమ సహచరుల విడుదల నాధారముటకు కాంగ్రెసువారు, వేవెలు పథకమును ఆమోదించి, అధికారము స్వీకరింపరని నమ్మకము కలిగినది. కాంగ్రెసు వారుల అందరి విడుదల చర్చలలో ప్రధానస్థాన మాక్రమించి నిరూపణ సమయమున వారి విడుదలకూడ ఒకరుగురని ఊహించిరి. దీనికి తగినట్లుగా కొన్ని రాష్ట్రములలో విడుదలలు, జరిగి కాంగ్రెసువారు పదవీగ్రహణము చేసి పనిచేసినను. కాని రేపో మొన్నటిదాకా రాష్ట్రప్రభుత్వము లన్ని ఒక విధానమును అనుసరించుచున్నట్లులేదు. అంతేకాక కొన్ని రాష్ట్ర ప్రభుత్వములు అవలంబించుచున్న పద్ధతి విచిత్రమై, గ్రాహ్యమునకు దూరమగుచున్నది.

ఈ రాష్ట్రప్రభుత్వము దభాలవారీగా అప్పుడప్పుడు రాజకీయ ఖైదీలను కొందరిని విడుదల చేయుచూ వచ్చినది. ఇది కాంగ్రెసు కార్యనిర్వాహకసభ్యుల విడుదల సిమ్లా సమావేశమునకు పూర్వము అనంతరము కూడ జరిగియుండెను. పూర్వము జరిగిన వాటికి ఎవరు ఏ విధమైన ప్రాముఖ్యము ఇవ్వరు. కాని అనంతరము జరిగిన వాటిని ఆ విధముగ ఎంచరు. గత వారములో చాలామందిని విడుదల చేసియుండిరి. ఇంకను విడుదల కావలసినవా రనేకులున్నారు. వీరి విడుదలకు కారణ మేమిటో, మిగిలినవారి నిర్బంధమునకు కారణ మేమిటో మా కర్థమగుట లేదు. తమిళనాడు కాంగ్రెసు, కార్యనిర్వాహకులు నదలివేయబడి ఆంధ్ర కాంగ్రెసు నిర్వాహకులు విడుదల కాకపోవుట విచిత్రముగ కనుపడక మానదు. ఆరు నెలల కొకసారి పరిశీలన చేసి వారి వారిని విడుదలచేసినట్లేవీరినికూడవిడుదల చేసితిమని సమాధానము చెప్పవచ్చును. ఈ వాదము యుక్తవంతమైననూ పటుత్వహీనమైనది. అసలు ఈ ఆరుమాసముల పరిశీలన అనుదానికి అర్థములేదు. బయటనున్నట్లయితే ఏదో చర్యలు జరుపుదురను భయకారణము చేత కదా వీరిని నిర్బంధమునందుంచినది? అలా ఇంతవరకు వారిని మూడుసంవత్సరము లుంచిరి. నిర్బంధములోనున్నపుడు వారే విధమైన చర్యలు జరుపలేరు సరికదా, సాధ్యముకూడా కాదు. అయితే ఇక ప్రభుత్వము ఆరునెలల కొకసారి పరిశీలించవలసిన దేమిటి? 1942 సం॥లో ఏదో చేయ ఉపక్రమించినారనే నమ్మకమువీరిపై 1945 లో ఇంకనూ వారిని నిర్బంధమునందుంచుట ఎంత అపవ్యయమో ఎంత అన్యాయమో వేరేచెప్పనవసరము లేదు. ఏ ఆగస్టుతీర్మానము ననుసరించి వీరినందరినీ నిర్బంధమునందుంచినారో, దానికర్త, ఆతని సన్నిహితులు విడుదలై ప్రభుత్వముతో సంభాషణలు జరుపుచుండగా వారి అనుచరవర్గమును ఇంకనూ బందీకృతులుగా నుంచుట విపరీతము. 1945సం. 1942 కాదని గాంధిజీ, తదితరులు చెప్పియుండిరి. అంతేకాక, ప్రస్తుత రాయబారములు విఫలమైనప్పటికీకూడ జపాను యుద్ధము పూర్తి అయ్యేవరకు ఎట్టి ఉద్యమము తలపెట్టమని కాంగ్రెసు అధ్యక్షుడు విస్పష్టముగా ప్రకటించి యుండెను. ఇక అలాంటప్పుడు ప్రభుత్వమునకు ఏలాటి కుశంకలు, అనవసరము. రాజప్రతినిధి తన ప్రథమ ఉపన్యాసములో, "ఇరుపక్షములూ కూడ మరువవలసినది, క్షమించవలసినదిఉన్నది." అనెను. ఆయన చెలిబుచ్చిన ఈ సమాధాన భావము, ప్రకాశించవలెనన్న రాజకీయఖైదీలందరి విడుదల జరుగవలసియున్నది. కొద్ది రోజులలో అధ్వైజరీ ప్రభుత్వము ఎలాగునుంటుందో తరువాతనుయున్నది. అంతకుముందే రాజకీయ ఖైదీలందరి విడుదల జరిగిన వారి నిష్క్రమణకు కాస్తంతయెదురుచూడవలదు. కాబట్టి ప్రభుత్వము పరిస్థితులన్నిటిని గమనించి, రాజకీయ ఖైదీలందరినీ వెంటనే విడుదలచేసి రసి నమ్ముదున్నాము.

రాజప్రతినిధి వీటో అధికారం

ప్రయోగం విషయంలో వేవెల్ హామీ

కార్యవర్గ సమావేశములో ఆజాద్ వివరణ

సిమ్లా, జూలై 3: కాంగ్రెస్ మహాసభాధ్యక్షుడు నేడు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభలో రెండు గంటలసేపు ఈచివ్య సిమ్లా నాయకుల సభా సమావేశమునకు పూర్వము వేవెల్ ప్రభువు తనతోనూ, గాంధిమహాశయునితోను చర్చించినప్పుడు స్పష్టీకరించి యుండినట్టియు, వివరించి యుండినట్టియు వేవెల్ పథకముయొక్క సమగ్రరూపమును నివేదించిరి. అని ఆసోసియేటెడ్ ప్రెస్ రాజకీయ విలేఖరి వ్రాయుచున్నాడు.

వర్కింగుకమిటీవారు బొంబాయిలో సమావేశమైనప్పుడు కాంగ్రెస్ మహాసభాధ్యక్షునికి ఒక అర్జీపత్రి మొసంగియుండిరి. నాయకుల సభకు పూర్వము వేవెల్ ప్రభువుకు ఇంటర్వ్యూచేసి కొన్ని విషయములను స్పష్టంగా తెలిసికొనవలసినదని దానిలో వారు కోరియుండిరి. వర్కింగ్ కమిటీ సభ్యుల సంశయములు తొలగింపబడెనని సంభాషణల అనంతరము కాంగ్రెస్ మహాసభాధ్యక్షునికి సంతృప్తికలిగిన యెడల, వారు నాయకుల సభలో పాల్గొనుటకు అధికారమొసంగియుండిరి.

వర్కింగ్ కమిటీ సభ్యుల సంశయములు ఈక్రింది విషయములకు సంబంధించియుండెను. (1) రాజప్రతినిధి వీటో అధికారము, (2) యుద్ధవ్యయము, యుద్ధమునకు కావలసిన ద్రవ్యము సమకూర్చు బాధ్యత అర్థిక సభ్యునిపై వున్నను ఈ ద్రవ్యమును ఖర్చు చేయువాడు యుద్ధశాఖ సభ్యుడు (సర్వసేనాధిపతి) అయివుండును. (3) క్రిప్సు ప్రతిపాదనములలో సంకల్పింప బడినవూ తన రాజ్యాంగ విధాన నిర్మాణము విషయమై నడుముకట్టి పనిచేయుటకు వేవెల్ పథకము తాత్కాలిక ప్రభుత్వమునకు అవకాశ మొసంగునా? భవిష్యత్ భారత రాజకీయ సమస్యను వేవెల్ పథకము పరిష్కరించునా?

రాజప్రతినిధి వీటో అధికారము విషయమై వర్కింగ్ కమిటీ సభ్యులమనములయందుండిన సంశయములు అజాద్-వేవెల్ సంభాషణల సమయమున తొలగింపబడెను. ఈ విధముగానే, యుద్ధ ఖర్చు విషయమున, యుద్ధశాఖ సభ్యుడు యుద్ధఖర్చులకై బడ్జెటు నివేదించినను, బడ్జెటును జాగ్రత్తగా పరిశీలించి ఎంతవరకు దానిని తగ్గింపవలెను, ఎంతద్రవ్యము మంజూరు చేయ వీలగును అను విషయములు తెలుపు అధికారము ఆర్థిక సభ్యునకు వుండునని రాజప్రతినిధి సూచించెను. ఇంక భవిష్యత్ భారత రాజ్యాంగ విధానమునకు సంబంధించిన మూడవ విషయము - నూతన కార్యనిర్వాహకవర్గ మేర్పడగానే, భవిష్యత్ భారతరాజ్యాంగ నిర్మాణసమస్యా పరిష్కారమునకు చర్చలు. దానికొరకు వేవెల్ పథకము సంకల్పించుచుండెనని వేవెల్ ప్రభువు తెలిపెను.

వేవెల్ ప్రభువు వివరణవల్ల అనుమానములు తొలగెనని మౌలానా అజాద్‌గారు సంతృప్తిపొంది ఆహూతులైన కాంగ్రెస్ నాయకులందరు సిమ్లా సభకు హాజరుకావలెనని ఉత్తరువు జారీచేసిరి. సిమ్లాసభలో గూడ ఈ మూడు విషయములపై ప్రస్తావనలుజరిగెను. చర్చల పోకడవల్లను, వేవెల్ ప్రభువు వివరణవల్లను ఈమూడు విషయములపై కాంగ్రెస్ ప్రతినిధులు సంతృప్తి పొందిరి.

'వేవెల్ పథకము తగినంత అధికారమును భారతీయుల హస్తగతము చేయుట లేదు. ఐనప్పటికి క్రిప్సు ప్రతిపాదనలలో సంకల్పింపబడినట్లు నూతన రాజ్యాంగ విధాన నిర్మాణమునకు సాధ్యమైనంత త్వరలో ప్రజాప్రతినిధి పరిషత్తును సమావేశపరుప నీలగు మరతులు జాలినో కలవు' అని కాంగ్రెస్ వారు భావించుచున్నట్లు లాలీ సంభాషణలవల్ల తెలియుచున్నది. ఈ కారణంచేత యీస్థితిలోపల దలచుచున్న ప్రభుత్వము యొక్క తాత్కాలిక స్వరూపము కాంగ్రెస్ వారి బాధింపట లేదని చెప్పుచున్నారు. వేవెల్ పథకమును కాంగ్రెస్ వారు అంగీకరింపి, క్రొత్తప్రభుత్వ మేర్పడినతరువాత నూతన రాజ్యాంగ నిర్మాణమునకై ప్రజాప్రతినిధి పరిషత్తును త్వరగా సమావేశపరుచునట్లు చేయవీలగునని కాంగ్రెస్ వారు భావించుచున్నట్లున్నది.

ఈ విషయములు సన్నిహితిని కాంగ్రెస్ సభాధ్యక్షుడు వర్కింగ్ కమిటీవారికి వివరముగా తెలియజేసిరి. కాంగ్రెస్ మహాసభాధ్యక్షుని వివరణకు మరికొన్ని విషయములు కలుపుకొని, కాంగ్రెస్ పక్షపు నాయకులసభలో మౌలానా అజాద్‌గారు యిచ్చినకే గ్రాహింపబడిన ఒప్పందముల సందర్భమున అందు ఆవలంబించిన వైఖరిని సమర్థించుటకుగాను గాంధిమహాశయుడు ఉపన్యసించెను. అనేక విషయములపై చాలమంది సభ్యులు చలిబుచ్చిన సంశయములను గాంధిమహాశయుడు, మౌలానా అజాద్‌గారును పరిహరించిరి.

వేవెలుతో కలిసి ఆమోదించిన సారాంశములు

సిమ్లా సమావేశమునకు, కాంగ్రెసు నకు సైప్రాయి కొత్త కార్యవర్గంలో చేరి పని చేయుటకు సమ్మతించాయి. సైప్రాయి కార్యవర్గంలో చేరుటకు తగినవారి పేర్లు జాబితాలను యీ రెండు సంస్థలు సైప్రాయివద్ద దాఖలు చేయుటకు సమ్మతించాయి. కనుక వేవెలు పథకం జయప్రదమౌతుంది. దేశంలోని ముఖ్యమైన ప్రముఖ వర్గములన్నింటి తరఫున ప్రతినిధులు సైప్రాయి కార్యవర్గంలో ఉంటారు అని అసోసియేటెడ్ ప్రతినిధి వ్రాస్తున్నాడు.

గత సోమవారం నాడు జరిగిన సిమ్లా సభలో సైప్రాయితో కలిసినప్పుడు యీ క్రింది సారాంశములను ఉభయపక్షములవారు సమ్మతించారు.

(1) జపానుకు జయించేవరకు జపానుతో యుద్ధమును సర్వసమర్థంగా కొనసాగించవలెను.

(2) సైప్రాయి కొత్త కార్యవర్గములో ఉండి పని చేయుట పరస్పరవ్యవహార శౌర్యరీతులు వహించగలవారిని కొందరిని నిర్ధారణచేయవలెను.

(3) కొత్తకార్యవర్గం ఏర్పడినమ్మట భారతదేశానికి ఉత్తరోత్తర ఎటువంటి రాజ్యాంగవిధానము ఉండవలెనో ఆ పనిని స్వయం పరిష్కరింప చూడుకోవలెను.

(4) అటువంటి కొత్తరాజ్యాంగ విధానము అనులులోనికి వచ్చేవరకున్నూ ప్రస్తుతమున్న రాజ్యాంగవిధానమునే అనుసరించి వ్యవహరించవలెను.

(5) సైప్రాయి తన వీటో అధికారమును సరాయించే విషయమునుగూర్చి వేవెలుప్రభువు తన పథకానికి సంగంలో చెప్పిన సమాధానమునున్నూ ఇండియా కార్యదర్శి యగు అమెరీగారు కామన్సు సభలో నొసంగిన ఉపన్యాసమందు చెప్పిన సమాధానమునున్నూ ఆమోదించవలెను.

పై చెప్పిన అయిదు సారాంశములను సభలో అందరూ సైప్రాయి ఎరుట ఆమోదించారు.

మస్లిం లీగు తప్ప మిగిలిన పార్టీలవారందరూ సైప్రాయి కార్యవర్గమునకు తగినవారిని సిఫారుసు చేస్తూ పేర్ల జాబితాలను జూలై 6 శేవికి బాబు కుండా సైప్రాయికి పాలు చేస్తామన్నారు. మస్లిం లీగు నాయకులు జిన్నాగారు తన ముస్లిం లీగు వర్కింగుకమిటీలో సంప్రతించిన అనంతరముమాత్రమే తన పేర్ల జాబితాను పాలుచేస్తామన్నారు కాని, పైచెప్పిన సారాంశములను జిన్నాగారు ఆమోదించారు.

సైప్రాయి కార్యవర్గంలో ఎవరెవరి తరఫున ఎందరుండవలెననే విషయమై మార్గమే సమానాంగీకార మీయవలేదు. భిన్నపక్షములవారికి యీ విషయములో సమాధాన మేర్పడనందుచేత, సైప్రాయి తన నిర్ణయమో ప్రసంగంలో విశదపరచిన విధంగా చాలా తగినవారిని నియంత్రిస్తానని అన్నాడు. కాని, పార్టీ నాయకులలో సంప్రతించి ఆపని చేస్తానన్నాడు-షెడ్యూల్డుతరగతులకు చెందినటువంటి హిందువులకున్నూ, మహమ్మదీయులకున్నూ సమ ఉద్యోగ ప్రాతినిధ్యం ఉండేటట్లు చేస్తాననిమాత్రం వాగ్దానం చేశాడు.

సైప్రాయి యీ ప్రకారంగా తన నియంత్రణం పూర్తిచేసిన మిమ్మట ఆయన లేయారుసేవ నిమిత్తమై జాబితాను నాయకులసభలో తిరిగి వారి ఆమోదమునకై నివేదిస్తాడు. అప్పుడు సభవారు ఆ జాబితాను ఆమోదిస్తున్నామని గాని, నిరాకరిస్తున్నామని గాని చెప్పాలి.

పేరెలు చేస్తున్న యీ ఏర్పాటు తాత్కాలిక ప్రభుత్వవర్గమే గనుక ముస్లిం లీగువారు ఆమోదించుటకు నిశ్చయించారని తెలుస్తోంది. పేర్ల విషయంలో ముస్లిం లీగు వర్కింగు కమిటీ ఇంకా ఒక నిర్ధారణకు రాలేదు. సిమ్లాలో కాంగ్రెసు వర్కింగుకమిటీ సమావేశమై పేర్ల జాబితా నిర్ణయించి పంపుతారు చేస్తారు.

తానే సైప్రాయి కాని ఏ పార్టీకి చెందినవారి పేరైనా సరే, ఉత్తమమైన వారిని నన్నదానిని నియమిస్తానని గాంధీజీ అన్నాడు. దానిని బట్టి మాత్రమే కాంగ్రెసువారు పేర్ల జాబితాలో నాయకులందరు పేర్లు జాబితాలో పేర్కొనవలెనని కోరుచున్నారు.

కాంగ్రెసువారు తయారుచేసిన పేర్ల జాబితా

కాంగ్రెసు వర్కింగుకమిటీ పేర్ల జాబితా యీక్రింది విధంగా ఉంటుందని నిశ్చయంగా తెలుస్తోంది.

1. షెడ్యూల్డు జాతులకు చెందినటువంటి హిందువులు నలుగురు (కాంగ్రెసు వారుగా లే.)

2. జాతీయ ముస్లిములు ఇద్దరు.

3. కాంగ్రెసువారి కానటువంటి హిందువు ఒకరు.

4. షెడ్యూల్డు తరగతికి చెందిన హిందువు ఒకరు.

5. ఒక భారతీయ క్రయిస్తవుడు (6) ఒక సిక్కు (7) ఒకపారసీ - మొత్తము 11 మంది.

నేడు మంగళవారం సాయంకాలం 6 గం॥లవరకు కాంగ్రెసు వర్కింగుకమిటీ సభజరిగింది. రేపు బుధవారం ఉదయం 9 గం॥లకు తిరిగి ఆజాదుగారి బసలో సమావేశమవుతారు. మధ్యాహ్నము 2 గం॥లకు తిరిగి గాంధీజీ బసలో సమావేశమవుతారు. పేర్ల జాబితాతయారైనదా యని ఆజాదుగారిని ప్రశ్నింపగా యింకా సాధారణ ప్రధానాంశములనే చర్చిస్తున్నామన్నారు.

సైప్రాయి తన కార్యవర్గపు పేర్లను బహిరంగంగా ప్రకటించేవరకు ఆవిషయమై కాంగ్రెసు వర్కింగు కమిటీ ఏమీన్నీ ప్రకటనచేయదు అని కాంగ్రెసు కార్యదర్శియగు కృపలానిగారు అన్నారు.

నేటి కాంగ్రెసు వర్కింగుకమిటీ సభకు డా॥ ఖాన్ సాహెబుగారు (పరిహద్దురాష్ట్ర) (ప్రధాని) కూడా ఆహ్వానింపబడినందున వారు సభకు హాజరైనారు.

జనెయ్యరుల్ ఉలేమా సభకు అధ్యక్షుడైన మౌలానా హుస్సేను అహమ్మదు మదానీగారిని రేపు బుధవారం జరిగే కాంగ్రెసు వర్కింగు కమిటీ సమావేశానికి అజాద్‌గారు ఆహ్వానించారు.

వర్కింగ్‌కమిటీ సభ

(1-వ పేజీ తరువాయి)

జాతీయ ముస్లిములను కూడా చేర్చే విషయంలో వర్కింగ్ కమిటీ ఆలోచనలు తప్పక జరుగుతుంది. గాంధి, ఆజాద్‌లు సూచించినట్లుగా సైప్రాయి కార్యవర్గంలో పనిచేయడానికి కాంగ్రెసుకు చెందినవారైనప్పటికి, వెనుదనివారైనప్పటికి అగ్రనాయకులనే ఎన్నుకుంటారు. కాంగ్రెసు వర్కింగు కమిటీ ఒక్క కాంగ్రెసు వారిని మాత్రమే కార్యవర్గానికి ఎన్నుకోదు. పార్సీ, సిక్కు, షెడ్యూల్డు తరగతులకు, ముస్లిం, ఇండియను క్రిస్టియను వర్గాలకు చెందిన సమర్థులను, పలుకుబడిగలవారిని కాంగ్రెసువారు ఎన్నుకుంటారు.

తాము సూచించవలసిన పేర్లలో ఒక్క కాంగ్రెసు వారినే చేర్చడం మంచి పనికాదని ఆజాద్ పట్టుబడ. ఇదే అభిప్రాయం మిగతవారిలో చాలామందికి కూడా వున్నది.

కాంగ్రెసు సూచించే జాబితాలో ఈ కింది వారు వుండాలని తెలుస్తున్నది. (1) పంతోజ్ నెహ్రూ (2) గోవిందవల్లభ పంతు (3) రాజగోపాలాచారి (4) భూలాభాయిదేశాయి (5) అబ్దుల్ క్వాయుం (6) అసఫాలీ (7) డా॥ దేశముఖ్ (8) డా॥ విధాన్ చంద్రరాయ్.

కాంగ్రెసుతో సంబంధం లేకపోయినప్పటికి కాంగ్రెసువారు యీక్రింది పేర్లను కూడా నామినేట్చేయవచ్చునని తెలుస్తున్నది: (1) డాక్టర్ జాకీర్ హుస్సేన్, (2) సర్ విన్సెంట్ ఇస్మాయిల్ (3) ఎన్. ఎస్. ఆనే.

కాంగ్రెసు వీరు పోటాపోటీలేని పక్షి ప్రతిబంధం కావచ్చు. కాంగ్రెసు మహావర్తకులు దేశం తరఫున నాయకులనే పేర్కొన్నారు సంస్థ అని కాంగ్రెసు వారి వాదన. సైప్రాయి కార్యవర్గానికి ముస్లిములను నామినేట్ చేసే అధికారం ఒక్క ముస్లింలీగుకే లేదని వీరంటున్నారు. కాంగ్రెసు ముస్లిములను కార్యవర్గంలో చేర్చి పక్షంలో తాము ప్రతిపాదించవలసి వస్తుందని సిఖ్ ప్రతినిధులు. ఇదివరలో ఉద్యమ సమయాలలో వారు ప్రతినిధులను విచ్ఛిన్నించి పాడుచున్నారని.

రాజకీయత్యాగుల నిధి

విశ్వనాథంగారి విన్నపం

విశాఖపట్నం కాంగ్రెసు సంఘ అధ్యక్షులు శ్రీ కె. నాగేశ్వరరావు విశ్వనాథంగారు, యిట్లు ప్రకటించి యున్నారు —

దేశ స్వాతంత్ర్యంకొరకు నిరంతర త్యాగంచేయుచు, ఆస్తులకై పైకిరప్పలో కుండా బాధపడుచున్నవారు ప్రతిజిల్లాలోను పలువురున్నారని, అందరికి తెలుసు. అట్టి స్వార్థరహితి స్వాతంత్ర్యవీరులకు లేమిలేకుండా చేయడం జాతీయప్రభుత్వం దయుక్కవిధి. కాని అంతమంచిరోజు వచ్చేవరకు, ప్రజలు తమవిధి తాము నిర్వర్తించాలి.

ప్రతి ఒకరికి నెలకు కనీసం రూ॥ 30 ఉంటే కొంత సహాయంగా ఉంటుందని సూచింపబడెను.

నగర నిధికి వర్తకులు, ఉద్యోగ స్వభావులనుచూడు ప్రతివృత్తిలోని వారు; భూస్వాములుయివ్వదలచినంత చందాలిమ్మనికోరిక.

జిల్లాలోని విద్యార్థులు, యీ చందాలు వసూలుచేసి తోడ్పడవలెను. పని చేయదలచిన విద్యార్థులకు, అధికార పత్రము, రసీదు పుస్తకాలు కార్యదర్శి పి. కేశవప్రస్వామిగారు. పి. ఎస్. తిలకుగారు విజయనగరంలోను, పి. గంగాధరంగారు విశాఖపట్నంలోను, జి. సన్యాసిరావుగారు, గుంటపల్లియందు యివ్వగలరు.

రసీదునిధి వసూలుకాగానే పంపకం ప్రారంభింపరుము.

జిన్నా ఆటసాగదు

(1-వ పేజీ తరువాయి)

ఏమిగాలేదు. కాంగ్రెసులో ఆయన ఒక సమాధానానికి రాలేదు. ఇతర అల్పసంఖ్యాక సంఘములవారిని తనపక్షమునకు ఆకర్షించుకోలేక పోయినాడు. మీరు మిక్కిలి నారికికూడా తనయందు ద్వేషం పుట్టించాడు. అంతేకాదు. తనమీద అపహ్యం కలిగి తనయెడల విముఖులైన అల్పసంఖ్యాక పక్షములవారిని కాంగ్రెస్‌తో ఏకీభవించేటట్లుగా చేసినవారౌనే. అట్టి అల్పసంఖ్యాక వర్గములను కాంగ్రెసు వారికే సమర్పించి కాంగ్రెసువారి, అంగబలమునే మరింతవృద్ధిచేశాడు. ఇటువంటి కాంగ్రెస్ యెడల ప్రజానీకమునకు యెక్కువ ఆసక్తి అభిమానం పూర్తిగా ఏర్పడినదనే భావం గవర్నమెంటుకు కలుగజేశాడు. తురుపుముక్కలన్నీ కాంగ్రెసువారి చేతులలోనే ఉండేటట్లుగా చేసి, ఆ కాంగ్రెసువారికే మస్లిం లీగు వంగిలొంగియుండవలసిన స్థితి కల్పించాడు. ఒకప్పుడు కాంగ్రెసుతో సమానమైన అధికార ప్రాబల్యం మస్లిం లీగుకు కూడా ఉండవలెనని వాదించిన జిన్నాగారు నేడు కాంగ్రెసుకు గాసోహం అనవలసిన స్థితిలో ఉన్నారని నిన్నటికు వచ్చినా ఒక సుప్రసిద్ధ మితవాదనాయకుడు అన్నాడు. కనుక, ఇక జిన్నాగారు కాంగ్రెసుతో చేతులుకలిపి వ్యవహరించాలి లేదా మస్లిం లీగుకు ఊరుపేరులేకుండా చెయ్యాలి.

కాని, కొకపక్షంవారు తామే పూర్తిగా జయించామని ఉప్పొంగుతూ ఉండడమున్నూ ఇంకొక పార్టీవారు విషాదధరితులై యుంటూఉండడంగాని దేశానికి మంచిదికాదు. కనుక లీగుకున్ను కాంగ్రెసుకున్ను సమాధానభావ మేర్పడుటకు కొంతప్రయత్నం చెంటనే జరగాలి. ఈ పనికి ఆజాదుగారు పూనుకొనవలె. కారణ మేమంటే ఆజాదుగారిని చాలావౌనీకరిస్తూ జిన్నా కొన్ని మాటలు అన్నాడు. కాంగ్రెసుపక్షంలో సుహృద్భావీయులు కూడా చేరి ఉన్నారని లాంఛనంగా సూచించడానికి ఏర్పాటు చేయబడిన "మిచ్చు కాల్చీ" అని ఆజాదుగారిని గూర్చి జిన్నా అన్నాడు. ఇటువంటి మాటలు అన్నందుకు జిన్నాగారిని భగవంతుడు క్షమిస్తే క్షమించవలసిందేగాని, నేను మాత్రం క్షమించనని ఆజాదుగారు అన్నారు. కనుక జిన్నాగారితో ఆజాదుగారిక లాలనగా మాట్లాడరు.

నెహ్రూ-జిన్నా సమావేశం జరిగితే మంచిది

ఇక ఏదైనా పనిజరిగితే జవహరిలాలు నెహ్రూగారి ద్వారానే జరగాలి. కాంగ్రెసువాదియన్నూ కిలాఫతు ఉద్యమంలో పనిచేసినవాడును, పత్రికా సంపాదకుడును లీగుయెడల అభిమానంగలవాడును అయిన ప్రముఖుడగు వృద్ధ మహమ్మదీయుడు పైవిధంగా అన్నాడు.

సిమ్లాలోఉన్న రాజకీయ నాయకులు జిన్నా జైలురినిమాచి పరిహసిస్తున్నారు.

వేవెలు సమావేశపరచిన సభలో నిమిత్తంలేకుండా కాంగ్రెసువారు లేచివచ్చి తనతో మాట్లాడుకొని పాకిస్తాను సంగతి ఏదో తేల్చుకొని భారతదేశ స్వాతంత్ర్య ప్రతిపాదనకు తగిన సాధనోపాయము తనతో కలసి నిర్ణయించుకోవలెనని సలహా యిస్తూ జిన్నాగారొక బహిరంగ ప్రకటన అమెరికను విలేఖరి యెదుట చేశారు. ఈ ప్రకటన చూచి నాయకులందరూ నవ్వుకొనుచున్నారు. ఇదివరలో బొంబాయినగరమందు గాంధీజీ జిన్నాతో అన్ని సంగతులూ మాట్లాడియున్నాడు. కాని, ఆ సంభాషణలు, ఆ సంప్రతింపులు వ్యర్థమైనాయి. కాని, యిప్పుడు తిరిగి ఆ సంభాషణలే తనతో సాగించమంటాడు. ఎందుచేతనంటే, వేవెలు జరిపిన సభలో తన ఆటసాగలేదు గనుక.

జిన్నాగారి ఎత్తు లేమిలో పనిపిల్లవానికికూడా అర్థమౌతోంది. ఇక జిన్నా మాట నెవరిచెల్లేదా నెవ్వరూలేరు అని కాంగ్రెసు వర్కింగుకమిటీసభ్యులొకరు అన్నారు. ఇదివరకు గాంధీజీతో జిన్నా సమాధానానికి రాలేదు. నాటినుంచి యీ మధ్యకాలంలో పరిస్థితులు చాలా వేగంగా మారిపోయినాయి కనుక, జిన్నాగారి నాటి గుసగుసానులోపడి కొట్టుకుంటూ ఉన్న పక్షానికి దానిని రక్షించుట విప్లవ నెవ్వరూ తలుకొరజాలరు.

"జిన్నా పాతవరాలే కోరుతున్నాడు"

అజాదీ ప్రకటన

సిమ్లా, జూలై 3: సుప్రసిద్ధులైన మౌలానా ఆజాద్ గత రాత్రి "జిన్నాగారివి ప్రకటనలు చదివినాను. అవి జిన్నాగారి పాతవరాలనే పునరుద్ఘాటించేస్తోంది. అందులో కొత్తదేమీ నాకు కనిపించలేదు" అని అజాదుగారు ఆల్ ఇండియా రేడియో ప్రత్యేక ప్రతినిధి యీరోజు సాయంత్రం సందర్శించినప్పుడు చెప్పారు.

కార్యవర్గ సమిష్టిజాబితాను గుర్తించడానికి కాంగ్రెసువారు లీగుతో మళ్లీ సంప్రదింపులు జరుపుతారా అని ప్రశ్నించగా అజాదుగారు అలాగే చెప్పారు.

"అది జిన్నాగారి పని. కాంగ్రెసు ఎప్పుడూ తలుపులు తెరుచుకునే వుంటుందని నిన్నటిదాకా వేళలో నేను స్పష్టంగా చెప్పాను. జిన్నాగారు సూకూ సూకూ కుదరదనే ధోరణిలో వున్నారు. అల్లాంటప్పుడు నాకే అంటూ కావాల్సి వస్తే అనుసే వస్తాడు.

లీగు సహకారిరాకపోయినా కాంగ్రెసు ప్రభుత్వాన్ని స్వీకరిస్తుందా అని అడిగినా అజాదుగారు యిలా అన్నారు: "అది వైస్రాయి నిర్ణయించాలి విషయము, కాంగ్రెసు తన వైఖరి నిర్మాణాత్మకమైననిబుజువుచేయటానికిఎంతదూరం పోవాలో అంతదూరం పోయింది. సిమ్లా సభలో పాల్గొనడానికి పూర్వం రాజకీయ ఖైదీలందరిని వదలండీ అని కాంగ్రెసు ఖండించి అడగలేక పూరుకోలేదు. దాని వైఖరి స్పష్టంచేయటానికే ఆవిషయంలో యిదమిత్థమని యిప్పుడు పట్టుపట్టలేదు!

మంగళవారం ప్రారంభమయ్యే కార్యసంఘసభ రెండుమూడురోజులు జరగవచ్చునని ఆజాద్‌గారు సూచించారు. సిమ్లాసభవిషయాలేగాక యితరవిషయాలు కూడా అప్పుడు చర్చిస్తారు. ఆజాద్‌గారి ఆరోగ్యాన్ని గురించి అడుగగా "వంట్లో అంతగా బాగాలేదు. ఏదో బండి నడుస్తూనేవుంది. యిది అత్యవసరమైన వ్యవహారం కాబట్టి జరిగితీరాల్సిందే" అని అన్నాడు. (ఫ్లోబ్)

నెహ్రూ విదేశాంగమంత్రి

(1-వ పేజీ తరువాయి),

బోతున్నది. ఆ సమావేశంలో జనాభా జిన్నా ఏకాభిప్రాయాన్ని సాధించడం కష్టసాధ్యమైన విషయం. ముస్లింలీగు కూడా చివరకు నిజపరిస్థితికి, వాచనాబలానికి తల బగ్గక తప్పదు.

వైస్రాయి కార్యవర్గంలో పండిట్ నెహ్రూ చేరడంవల్ల రెండువిధాల ప్రయోజనం చేకూరుతుంది. పండిట్ నెహ్రూ అపూర్వ ప్రతిభాశాలి. కార్యవర్గంలో తన ప్రతిభవల్ల వివిధవర్గాల మధ్య సామరస్యాన్ని సాధించగలుగుతాడు. శీఘ్ర స్వరాజ్యసాధనకు పూనుకొనే ప్రాంతిపడకపోయగలడు. అంతర్జాతీయ సమావేశంలో పండిట్ నెహ్రూ భారతదేశప్రతిష్ఠను ఉన్నతస్థానానికి తీసుకెళ్లగలడు.

జపాను పరాభవాత్మకమైన తర్వాత, ఆసియాఖండ శాంతి సమావేశం జరుగుతుంది. ఆ సమావేశంలో అమెరికా, చైనా, రష్యా, ఇంగ్లాండులతో భారతదేశంకూడా నెహ్రూ నాయకత్వంకింద సమానస్థానాన్ని ఆక్రమించుకోగలదు. మిగతా రాజ్యాలతో భారతదేశం సరిసమాన హోదాను ప్రదర్శించడానికి వీలుంటుంది.

ఆసియాఖండంలో భారతదేశం ఈ ప్రధాన భూమికను నిర్వహించాలనీ, తద్వారా దూరప్రాచ్యంలో తన (బ్రిటను) పలు